# 96. ఈతడువో రాముడు

రాగం : రామక్రియ

V. 29-6

స్వర రచన: శ్రీ జి.బాలకృష్ణ ప్రసాద్

ఈతడువో రాముడు ఏకాంగవీరుడు
ఏతలజూచినా తానె ఇరవుకొన్నవాడు ॥

చిరుతప్రాయమునాడు శివుని విల్లువిరచి
మెరసి సీతను పెండ్లాడి మించినవాడు
తరి పదునాలుగు వేల దానవుల నిమిషాన
జరసి తానొక్కడే చదిపిన వాడు ॥

వోడక విల్లెక్కుపెట్టి ఊరకే ఒక్కమ్మున
ఏడు తాళ్ళుధరను కూలవేసినవాడు
జాడగా కొండలచేత జలనిధి గట్టించి
వేడుకతో లంకమీద విడిసిన వాడు ॥

రావణ కుంభకర్ణాది రాకాసుల పరిమార్చి
ఈవల అయోధ్యాపట్నమేలిన వాడు
శ్రీవేంకటాద్రిమీదజేరి మాల్యవంతమున
వేవేలు చందములను వెలసినవాడు ॥

* * *

Scanned with CamScanner